# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**పాలన ఉందా లేదా ప్రజల కష్టాలు కనిపించడం లేదా**
**విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి స్థానిక బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,గత పది రోజులుగా మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగడానికి,నిత్యావసరాలకు నీళ్లు లేక మహిళలు,వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు.ప్రజలకు హామీలు ఇవ్వడమే తప్ప,వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తాగునీరు ప్రజల హక్కు. వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించి ప్రజల సమస్యను పరిష్కరించాలి.

జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం మిషన్ భగీరథ ఉద్యోగుల సేవలకు ఇదేనా గౌరవంమిషన్ భగీరథను నడిపిస్తున్న ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం.ప్రజలకు సేవ చేస్తున్న ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయి. వారి శ్రమకు తగిన గౌరవం ఇవ్వకుండా జీతాలు నిలిపివేయడం అన్యాయం. ప్రభుత్వం వెంటనే పెండింగ్ జీతాలను విడుదల చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలి.ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైంది రాష్ట్రంలో అమలవుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఏమి చేయాలి, ఎలా చేయాలి అనే సమాచారం అందక అయోమయం నెలకొంది. ప్రభుత్వ బాధ్యత ప్రజలకు ముందుగానే స్పష్టమైన అవగాహన కల్పించడం. ప్రచారం లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని వెంటనే సరిదిద్దాలి. శిక్షణ లేక ఇబ్బందుల్లో బీ ఎల్ ఓ లు. దాని భారాన్ని మోస్తున్న ఓటర్లు బీ ఎల్ ఓ లకు సరైన శిక్షణ ఇవ్వకుండానే కీలక బాధ్యతలు అప్పగించడం వల్ల క్షేత్రస్థాయిలో గందరగోళం ఏర్పడుతోంది. ఒకవైపు బీ ఎల్ ఓ లు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు ఓటర్లు స్పష్టమైన సమాచారం లేక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమగ్ర శిక్షణ, స్పష్టమైన మార్గదర్శకాలు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అత్యవసరం. యూరియా యాప్. సాంకేతికత పేరుతో రైతులకు కొత్త కష్టాలా రైతు సంక్షేమం కోసం తీసుకొచ్చిన యూరియా యాప్ అమలులో ఉన్న లోపాలు రైతులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. సాంకేతిక సమస్యలు, నెట్‌వర్క్ అంతరాయాలు, వేలిముద్ర ధృవీకరణలో జాప్యం, యాప్ సరిగా పనిచేయకపోవడం వంటి కారణాలతో రైతులు గంటల తరబడి ఎరువుల కేంద్రాల వద్ద వేచి ఉండాల్సి వస్తోంది. వ్యవసాయం కాలంతో పోటీ పడుతుంది. అలాంటి సమయంలో సాంకేతిక లోపాల వల్ల రైతులు నష్టపోవడం బాధాకరం. రైతు కష్టాన్ని తగ్గించే వ్యవస్థ ఉండాలి గానీ, మరిన్ని అడ్డంకులు సృష్టించే విధానం కాదు. ప్రభుత్వం వెంటనే యాప్‌లోని లోపాలను సరిదిద్ది, అవసరమైతే ప్రత్యామ్నాయ విధానాలను అందుబాటులోకి తీసుకురావాలి. రైతు సమయం, శ్రమ, పంట ఈ మూడింటి విలువను గుర్తించే విధానాలే నిజమైన రైతు సంక్షేమానికి నిదర్శనం అని గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో వెల్దండ మండలం మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి,మండల మాజీ ఉపాధ్యక్షుడు శేఖర్, మాజీ ఎంపీటీసీ హన్మంతు,మాజీ సర్పంచ్లు సజ్య నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుడుముల శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మేరమ్మ యాడి ఆశీర్వాదం తండా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

**ఆలయ గడప ప్రతిష్ఠాపన లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలం నగారా గడ్డ తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మేరమ్మ యాడి దేవాలయంలో నిర్వహించిన గడప ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు,

ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ఆలయ నిర్మాణం అమ్మవారి ఆశీస్సులతో త్వరితగతిన పూర్తవ్వాలని ఆకాక్షించారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు,ప్రజల ఐక్యత, గ్రామ అభివృద్ధికి ఇలాంటి ఆధ్యాత్మిక





కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారదా సాల్య నాయక్. ఉప సర్పంచ్ లలిత శంకర్,మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, వార్డ్ మెంబర్ శంకర్ నాయక్, బిచ్యా, గ్రామ పెద్దలు లాలు నాయక్, వశ్య నాయక్,లోకిలాల్, శ్రీను, నరేష్, రాము, సుమన్,లతో పాటు గ్రామ మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**పరిశీలించిన సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో ఓ టరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కా ర్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి ఉప సర్పంచ్ నిజాముద్దీన్ అన్నారు.గ్రామంలో కొనసా గుతున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్ర మాన్ని ఆయన పరిశీలించారు. ఓటర్ల నుంచి తీసుకుంటున్న వివరాలు దరఖా స్తుల నమోదు గుర్తింపు పత్రాల పరిశీలన తదితర అంశాలపై బూత్‌లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఫారంలోని ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా చదివి నింపాలని, పేరు లో తప్పుల్లేకుండా చూ సుకోవాలన్నారు. ఫారం స మర్పించిన అనంతరం అంగీకారపత్రం బూత్ లెవల్ అధికారు ల నుంచి పొందాలన్నా రు. ఓటరుకు ఏమైనా సందేహాలు ఉంటే బూత్ లెవల్ అధికారులను సంప్రదించాలని, మొబై ల్ నెంబరు చిరునామా సక్రమంగా ఉండాలని, త ప్పుడు సమాచారం ఇవ్వొద్దని ఆయన అన్నారు. ఓటరు బూత్ లెవల్ అధికారులకు సరైన సమా చారం అందించడం ద్వారానే ఓటరు జాబితాలో పేరు ఉంటుందని ఆయన అన్నారు. ఒకే వ్యక్తికి సంబంధించి విభిన్న వివరాలు ఇవ్వవద్దని ఫారం నింపే ముందు పలు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ఒకే వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండేలా చూసుకోవాలని, తప్పు డు సమాచారంతో రెండు చోట్ల ఓటరుగా నమోదు చేసుకుంటే చట్టప రమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యులు కిషోర్, సికిందర్, బల్ రాజ్, గ్రామ రెవెన్యూ అధికారి శైలజ , బిఎల్వోలు, సరస్వతి, రమాదేవి,సునంద,మాజీ వార్డు సభ్యులు గౌస్,యువజన కాంగ్రెస్ నాయకులు మేకల స్వామి, నామని కొండల్,గోపాల్ రెడ్డి,శేఖర్, బీరయ్య, పాల్గొన్నారు.

# కందుల రాజన్న వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

**వందల మందికి పరీక్షలు..**
**అవసరమైన వారికి శస్త్రచికిత్స సూచనలు**
**సమాజ సేవే కందుల రాజన్న జీవిత ధ్యేయం**
**: కందుల సంధ్యారాణి.**

అగ్నిధార న్యూస్,( పాలకుర్తి ):




దివంగత కందుల రాజన్న తృతీయ వర్ధంతిని పురస్కరించుకుని కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఆలయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.కందుల రాజన్న కుమారుడు కందుల సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివంగత కందుల రాజన్న సమాజ సేవనే జీవిత లక్ష్యంగా భావించి ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కుమారుడు కందుల సాగర్ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని, యువత కూడా సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

శిబిరంలో నిపుణులైన వైద్యులు వందలాది మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు శస్త్రచికిత్స అవసరమైన రోగులను గుర్తించి తదుపరి చికిత్స కోసం సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కుక్కలగూడూరు గ్రామ సర్పంచ్ మేడం బాపన్న--దేవక్క, వెంనూర్ ఉపసర్పంచ్ పొన్నం సంతోష్ గౌడ్, పుట్నూరు సర్పంచ్ తోట ప్రశాంత్, ఆలయ ఫౌండేషన్ ట్రస్ట్ సీఈఓ రమేష్ బాబు, డిప్యూటీ సీఈఓ నాగార్జున, ఇన్‌చార్జి పరికిపండ్ల రామ్, గోపు రామన్న, కొలిపాక శంకరయ్య, ఏరుకొండ తిరుపతితో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు అందించాలి

**రూ.145 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి**
**ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకోవాలి**
**: బొంకూరి మధు**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో చదువుతున్న ఎస్సీ, దళిత, బహుజన నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు అందించడంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలకు చెల్లించాల్సిన రూ.145 కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, దళిత, అణగారిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం నిర్లక్ష్యానికి గురవుతోందన్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు, రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. దీంతో నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం సమర్థవంతంగా కొనసాగాలంటే ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థలకు చెల్లించాల్సిన రూ.145 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని అణగారిన వర్గాల విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని బొంకూరి మధు విజ్ఞప్తి చేశారు.

## ఎస్ ఐ ఆర్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలంలోని వెంకట పూర్ గ్రామంలో ఓ టరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని బి ఎల్ ఎ సంతోష్ అన్నారు. ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా వారికి సలహాలతో పాటు సహాయ సహకారాలు అందిస్తూ ఓటర్ల నుంచి తీసుకుంటున్న వివరాలు దరఖా స్తులను నమోదు గుర్తింపు పత్రాల ఫారంలోని ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా చదివి నింపాలని, పేరు లో తప్పుల్లేకుండా చూ సుకోవాలన్నారు. ఫారం స మర్పించిన అనంతరం అంగీకారపత్రం బూత్ లెవల్ అధికారు ల నుంచి పొందాలన్నా రు. ఓటరుకు ఏమైనా సందేహాలు ఉంటే బూత్ లెవల్ అధికారులను సంప్రదించాలని, మొబై ల్ నెంబరు చిరునామా సక్రమంగా ఉండాలని, త ప్పుడు సమాచారం ఇవ్వొద్దని ఆయన అన్నారు. ఓటరు బూత్ లెవల్ అధికారులకు సరైన సమా చారం అందించడం ద్వారానే ఓటరు జాబితాలో పేరు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో,గ్రామ పరిపాల అధికారి స్వామి,కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి,బి ఎల్ ఓ శ్రీకర్,తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతునీ కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మున్సిపాలిటీ లోని పద్మశ్రీ నగర్ కాలానికి చెందిన హనుమత్ శ్రీను అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, 3వ వార్డు కౌన్సిలర్ రాము నాయక్, మాజీ కౌన్సిలర్ నూనె యాదమ్మ శ్రీనివాస్ యాదవ్, మధు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో నూతన నీటి బోరు ప్రారంభం

**తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు**

అగ్నిధార న్యూస్,( మంథని):



మంథని మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ సమక్షంలో స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నూతన బోరును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యంతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల డెలివరీ పేరిట నిలువు దోపిడీ!

**వినియోగదారులపై అదనపు బాదుడు..**
**నిమ్మకు నీరెత్తిన అధికారులు**
**'సమతా సైనిక దళ్' రాష్ట్ర ఉపాధ్యక్షుడు**
**డా. మార్షల్ దుర్గం నగేష్ ఆగ్రహం**



అగ్ని ధార న్యూస్,( రామగుండం):

సామాన్యుడి నడ్డి విరిచేలా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల డెలివరీ పేరిట రాష్ట్రంలో భారీ దందా కొనసాగుతోందని సమతా సైనిక దళ్ (రూణ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న సిలిండర్లను ఇంటికి చేర్చే క్రమంలో డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుంచి రూ.30 నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తూ సామాన్యులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిబంధనల ప్రకారం వినియోగదారులు చెల్లించే బిల్లులోనే డెలివరీ ఛార్జీలు కలిసి ఉన్నప్పటికీ, పంపిణీ సంస్థలు, డెలివరీ ఏజెంట్లు కుమ్మక్కై ఈ దోపిడీకి తెరలేపారని ధ్వజమెత్తారు.

**జీతాలు ఇవ్వకుండా.. ప్రజలపై నెట్టేస్తారా?**

"గ్యాస్ ఏజెన్సీలు డెలివరీ కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా, వారి జీవనోపాధిని సామాన్య ప్రజల జేబులపైకి నెట్టేయడం దుర్మార్గం" అని డా. మార్షల్ దుర్గం నగేష్ విమర్శించారు. ఒక సాధారణ డెలివరీ బాయ్‌కు రోజుకు 25 నుంచి 40 సిలిండర్ల డెలివరీ ద్వారా, అలాగే నెలకు రూ.5,000 నుండి రూ.10,000 వరకు బేసిక్ శాలరీ ద్వారా వచ్చే ఆదాయం కాకుండా, ప్రతి సిలిండర్‌పై రూ.20 నుండి రూ.30 వరకు కమిషన్ లభిస్తుందని ఆయన గుర్తు చేశారు.

మరోవైపు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఒక్కో 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్‌పై గ్యాస్ ఏజెన్సీలకు సుమారు రూ.73.80 వరకు స్థిరమైన కమిషన్‌ను అందిస్తున్నాయి. 5 కేజీల సిలిండర్‌పై కూడా రూ.36.54 వరకు లాభం చేకూరుతోంది. ఇంత భారీ మొత్తంలో కమిషన్లు పొందుతున్న గ్యాస్ ఏజెన్సీలు, డెలివరీ కార్మికులకు న్యాయమైన వేతనాలు చెల్లించకుండా, వినియోగదారులను బ్లాక్‌మెయిల్ చేసి అదనపు వసూళ్లకు పాల్పడటం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు.

"గ్యాస్ బిల్లులోనే డెలివరీ ఛార్జీలు కలిసున్నప్పుడు, వినియోగదారులు అదనంగా రూపాయి కూడా ఇవ్వాల్సిన పనిలేదు. కానీ, 'ఛార్జీలు ఇవ్వకపోతే సిలిండర్ ఇంటికి తేలేం, ఏజెన్సీ నుంచే తెచ్చుకోండి' అంటూ డెలివరీ బాయ్స్ బెదిరింపులకు దిగుతున్నారు. దీనిపై పౌరసరఫరాల శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?"

డా. మార్షల్ దుర్గం నగేష్, ఉపాధ్యక్షుడు, సమతా సైనిక దళ్, తెలంగాణ.

**తక్షణమే తనిఖీలు చేపట్టాలి**

గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే సతమతమవుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలను ఈ అదనపు వసూళ్లు మరింత కుంగదీస్తున్నాయని నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, ఆయిల్ కంపెనీలు ఈ అక్రమ దందాను అరికట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే గ్యాస్ ఏజెన్సీలపై నిఘా ఉంచి, అదనపు వసూళ్లకు పాల్పడే ఏజెన్సీల లైసెన్సులను రద్దు చేయాలని సమతా సైనిక దళ్ తరఫున హెచ్చరించారు. వినియోగదారులు కూడా తమ హక్కులను తెలుసుకుని, అక్రమ వసూళ్లను ఎదిరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు

# భక్తి ముసుగులో 'మహా దోపిడీ'..

**అయోధ్య రామాలయం సాక్షిగా విరాళాల లూటీ!**
**బీజేపీ, ఆర్ఎస్ఎస్ మౌనం వెనుక మర్మమేంటి?**
**పేదల కష్టార్జితాన్ని మింగేసిన క్రోనీ క్యాపిటలిజం..**
**సిట్ ( దర్యాప్తు, అరెస్టులతో బట్టబయలు**

అగ్నిధార న్యూస్,(హైదరాబాద్):

శతాబ్దాల ఆకాంక్ష, కోట్ల మంది శ్రామికులు, సామాన్యుల ఆరాధ్య దైవమైన అయోధ్య బాలరాముని పవిత్ర క్షేత్రం సాక్షిగా కార్పొరేట్ శక్తులు, రాజకీయ బ్రోకర్లు మహా కుంభకోణానికి తెరలేపారు. భక్తిని పెట్టుబడిగా మార్చుకుని, మతం పేరుతో ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ తెరవెనుక కోట్ల రూపాయల నిధులను పక్కదారి పట్టించిన తీరు దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ మార్షల్ దుర్గం నగేష్ మండిపడ్డారు. ఈ పవిత్ర క్షేత్ర ట్రస్ట్‌లో జరిగిన 'ఇన్‌సైడర్ ట్రేడింగ్', విరాళాల చోరీ ఆరోపణల తీవ్రతకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేయడం, పలువురిని అరెస్టు చేయడమే సజీవ సాక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**10 నిమిషాల మాయాజాలం..**
**రూ.18 కోట్ల భూ దందా!**

2021 మార్చి 18న అయోధ్యలో జరిగిన భూ లావాదేవీలు దేశంలో ఉన్న క్రోనీ క్యాపిటలిజం (ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం) పరాకాష్టకు అద్దం పడుతున్నాయని డా॥ నగేష్ విమర్శించారు. ప్రైవేట్ వ్యక్తులు కేవలం రూ.2 కోట్లకే కొనుగోలు చేసిన భూమిని, తర్వాతి పది నిమిషాల వ్యవధిలోనే ట్రస్ట్‌కు ఏకంగా రూ.18 కోట్లకు విక్రయించారంటే అక్కడ ఎంతటి పక్కా స్కెచ్‌తో దోపిడీ జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు. దీనికి తోడు 1.2 హెక్టార్ల మరో భూమిని సైతం రూ.26.5 కోట్లకు ట్రస్ట్‌కు అంటగట్టారని, ఈ వ్యవహారంలో ట్రస్ట్ సభ్యులు, బీజేపీ స్థానిక ముఖ్య నేతల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని ధ్వజమెత్తారు.

పేదల రక్తం కూడబెట్టిన నిధులు.. ప్రసాదంలోనూ స్కామ్!

విశ్వహిందూ పరిషత్ యాక్టివిస్టుల సహకారంతో దేశవ్యాప్తంగా 12.7 కోట్ల మంది రోజూవారీ కూలీలు, నిరుపేదలు, వ్యవసాయ కార్మికులు తమ కష్టార్జితాన్ని, రక్తాన్ని కూడబెట్టి సుమారు రూ.5,000 కోట్ల భారీ విరాళాలు సమర్పించారని డా॥ నగేష్ గుర్తుచేశారు. భక్తుల పవిత్ర విశ్వాసానికి ప్రతీక అయిన ఈ నిధులకు కనీస రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. చివరకు భక్తులకు ఇచ్చే దేవుడి ప్రసాదం విక్రయాల్లోనూ 2022-2023 మధ్య కాలంలో రూ.3.85 కోట్ల మేర అవినీతి జరిగిందనే వాస్తవాలు వెలుగుచూడటం పాలకుల పర్యవేక్షణా లోపానికి, జవాబుదారీతనం లేనితనానికి నిదర్శనమన్నారు.

**ఆధారాల నిర్మూలన.. సీసీటీవీల మాయం!**

సాధారణంగా ఆర్‌బీఐ లేదా కరెన్సీ ముద్రణాలయాల్లో ఉండే కఠినమైన ప్రామాణిక కార్యాచరణ విధానాలు ఇక్కడ అమలు చేయకుండా కావాలనే నిబంధనలను తుంగలో తొక్కారని దుయ్యబట్టారు. జేబుల డ్రెస్సులతో లెక్కింపు: నిబంధనల ప్రకారం లెక్కింపు సిబ్బందికి జేబులు లేని దుస్తులు ఉండాలి. కానీ ఇక్కడ పెద్ద పెద్ద జేబులున్న డ్రెస్సులతో వచ్చి రూ.500 నోట్ల కట్టలను యథేచ్ఛగా మాయం చేశారు.

ఫుటేజీల ధ్వంసం: క్షేత్రస్థాయిలో కనీసం 180 రోజులు భద్రపరచాల్సిన సీసీటీవీ ఫుటేజీలను కేవలం 45 రోజులకే డిలీట్ చేసి ఆధారాలు కాకుండా చేశారు. కెమెరా వ్యూ కనిపించకుండా అడ్డుగా నిలబడుతూ, వ్యూ లేని టేబుల్స్ వద్ద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది, కొందరు విహెచ్‌పి ఇన్‌సైడర్లు కలిసి లూటీకి పాల్పడ్డారని ఆరోపించారు.

**ఆడిట్ లేని ఆధిపత్యం.. విచారణకు డిమాండ్**

2024 జనవరి 22న ఎంతో ఆర్భాటంగా ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రాణప్రతిష్ఠ జరిగిన ఈ ఆలయ ట్రస్ట్‌పై ఎలాంటి ప్రభుత్వ నియంత్రణ లేదా స్వతంత్ర పర్యవేక్షణ (Independent Supervision) లేకపోవడాన్ని డా॥ నగేష్ తప్పుబట్టారు. పూర్తిగా ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, బీజేపీకి చెందిన నాయకులు, సాధువుల గుప్పిట్లోనే ట్రస్ట్ నడుస్తోందని, ప్రజల సొమ్ముకు పబ్లిక్ ఆడిట్ లేకపోవడం వల్లే ఇంతటి సాహసానికి ఒడిగట్టారని విమర్శించారు. "రాముడి పేరుతో ఓట్లు అడిగిన వారు, రామాలయ విరాళాల అవకతవకలపై ప్రశ్నలు తలెత్తినప్పుడు ఎందుకు సమాధానం చెప్పకుండా మౌనం పాటిస్తున్నారు? భక్తుల విశ్వాసానికి సంబంధించిన ఆరోపణలపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి. అవినీతికి రంగు, మతం, పార్టీ ఉండవు. ఎవరు తప్పు చేసినా కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ఈ వ్యవహారంపై సమగ్ర ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి, దర్యాప్తు నివేదికను దేశ ప్రజల ముందుంచాలి."

## ఆరుగురిని హత్య చేసినటువంటి దుర్మార్గుడిని బహిరంగ ఎన్కౌంటర్ చేయాలి.

**ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య డిమాండ్**

అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:




రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దైవాల గూడ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ అనే వ్యక్తి గత ఆరు సంవత్సరాల క్రితం తమ గ్రామంలోని బుడగజంగానికి చెందిన సరిత అనే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు మగ పిల్లలు సంతానం ఈ మధ్యనే అతను తమ మండల కేంద్రమైన షాబాద్ లో కుటుంబంతో కలిసి నివాసం ఉండడం ప్రారంభించాడు. గత కొంతకాలంగా పక్క ఇంటికి చెందిన చాకలి అమ్మాయి కాలేజీ చేస్తుండడంతో వీరి ఇంటికి వచ్చి పోయేది అదే విధంగా పరిచయమైన అమ్మాయికి ఈ మధ్యనే తండ్రి చనిపోవడం జరిగింది. అమ్మాయికి మాయ మాటలు చెప్పి లొంగదీసుకున్న రాజ్ కుమార్ ఆ అమ్మాయితో ప్రేమయానం నడిపిస్తూ ఉండగా భార్య సరిత అతన్ని మందలించడంతో షాబాద్ నుండి నివాసం మార్చి తమ సొంత గ్రామం అయినా దైవాల గూడకు వెళ్ళిపోయారు. దాంతో షాబాద్ మండల కేంద్రంలో ప్రేమయానం నడిపించిన చాకలి అమ్మాయితో కలిసి ఉండడంతో ఆ అమ్మాయి అమ్మ చిట్యాల లక్ష్మి నానమ్మ చిట్యాల రుక్కమ్మలు తమ పాపను వేధిస్తూ వెంబడిస్తున్నాడని రాజకుమార్ పై షాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో జూన్ జూలై నెలలో 15 రోజులు పాటు జైలు జీవితం గడిపి బేయిల్ పై విడుదల కావడం జరిగింది. బెయిల్ పై వచ్చిన రాజ్ కుమార్ తన గుణం మార్చుకోకుండా పోక్సో చట్టం కింద నా పై కేసు పెడతారా అని కోపంతో పదవ తేదీ రాత్రి 10 గంటల ప్రాంతంలో షాబాద్ లో ఉన్నటువంటి చాకలి అమ్మయి ఇంటికి వెళ్లి అమ్మాయి నాన్నమ్మ చిట్యాల రుక్కమ్మను అమ్మాయి తల్లి చిట్యాల లక్ష్మీని, కత్తితో అతి దారుణంగా చంపేసి ఆ అమ్మాయిని తీసుకొని షాబాద్ చెరువు కట్ట పైకి వెళ్లి ఆ అమ్మాయిని కూడా చంపడం జరిగింది. ఆ తర్వాత షాబాద్ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న తమ సొంత గ్రామమైన దైవాల గూడకు చేరుకొని తన భార్య సరితను ఇద్దరు మగ పిల్లలను అతి దారుణంగా చంపడం జరిగింది. దీన్ని సభ్య సమాజమంతా తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉంది. ఆరుగురుని హత్య చేసినటువంటి దుర్మార్గుడిని బహిరంగ ఎన్కౌంటర్ చేయాలని ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య డిమాండ్ చేస్తున్నారు.

## అరుణోదయ నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలి

**జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, యువత భారీగా తరలిరావాలి**
**: ఏఐకేఎంఎస్, పీవైఎల్ నేతలు**

అగ్ని ధార న్యూస్, (అంతర్గాం):

విప్లవ సాంస్కృతిక ఉద్యమ నేత, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి కామ్రేడ్ అరుణోదయ నాగన్న (పర్కాల నాగన్న) సంతాప సభను ఈ నెల 19న ఎన్టీపీసీ ఐఎఫ్‌టీయూ కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించనున్నట్లు ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య, ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర నాయకులు ఆరుముల్ల తిరుపతి తెలిపారు. ఆదివారం అంతర్గాం మండలం పెద్దంపేట్ గ్రామంలోని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో పీవైఎల్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం సంతాప సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా రాజారాం గ్రామానికి చెందిన నిరుపేద కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన నాగన్న, పాలేరు ప్రాంతం నుంచి పార్టీ రాష్ట్ర నాయకుడిగా, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శిగా ఎదిగి ప్రజా ఉద్యమాలకు విశేష సేవలందించారని కొనియాడారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు అనేక నిర్బంధాలు, చిత్రహింసలను ఎదుర్కొన్నప్పటికీ తన సిద్ధాంతాలకు కట్టుబడి నూతన ప్రజాస్వామిక విప్లవం, సమసమాజ స్థాపన కోసం ఆట, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని గుర్తు చేశారు. నాగన్న ఆశయ సాధనకు యువత ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 19న ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం ఎదుట నిర్వహించే సంతాప సభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, కార్మికులు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు ఈదునూరి బాబు, దూలం సతీష్, నల్లతీగల రమేష్, బండి సతీష్, బండి శ్రావణ్, కోడిపుంజుల శ్రావణ్, పి. క్రాంతికుమార్, ఎ. రాకేష్, రాము, పెద్దంపేట్ మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ బోర్డు పునరుద్ధరణకు జూలై 20 నుంచి నిరవధిక నిరాహార దీక్ష



**రామగుండంలో కుటుంబ సభ్యులతో కలిసి 'వంటావార్పు' చేపడతాం**
**: హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్**
**డిమాండ్లు**
**పరిష్కరించకుంటే యాజమాన్యంపై ప్రత్యక్ష పోరాటం తప్పదు**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 20వ తేదీ నుంచి రామగుండంలో కుటుంబ సభ్యులతో కలిసి 'వంటావార్పు – నిరవధిక నిరాహార దీక్ష' చేపట్టనున్నట్లు హెచ్ఎంఎస్ (నమీా), తెలంగాణ రక్షణ సేన నాయకులు ప్రకటించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్ఎంఎస్ ప్రధాన నాయకుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇటీవల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో నిర్వహించిన 'బాయి బాట' కార్యక్రమానికి కార్మికుల నుంచి విశేష స్పందన లభించిందని, అదే స్ఫూర్తితో ఇప్పుడు ప్రత్యక్ష ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

**మూడు ప్రధాన డిమాండ్లు**

సింగరేణిలో నిలిపివేసిన మెడికల్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని, మారుపేర్ల (అలియాస్ నేమ్స్) సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే పదో తరగతి ఉత్తీర్ణత లేదనే కారణంతో నిలిచిపోయిన వారసత్వ ఉద్యోగాలను వెంటనే మంజూరు చేయాలని, కార్మికుల కోసం 'సొంత ఇంటి పథకం' కింద హౌసింగ్ బోర్డు సొసైటీ ఏర్పాటు చేసి, పారదర్శక ప్రమోషన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

**అనుబంధ సంఘాలపై విమర్శలు**

కార్మికుల సమస్యలపై పోరాడాల్సిన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు యాజమాన్యానికి, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని రియాజ్ అహ్మద్ విమర్శించారు. కార్మికుల అసలు సమస్యలను పక్కనపెట్టి అనవసర డిమాండ్లతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.

**'తాడిచెర్ల-2' సింగరేణికే దక్కింది**

తాడిచెర్ల-2 ప్రాజెక్టును ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకొని, సింగరేణికే దక్కేలా చేయడంలో తమ ఉద్యమం కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు.

**యాజమాన్యానికి 7 రోజుల గడువు**

సింగరేణి యాజమాన్యం ఈ నెల 20వ తేదీ లోపు మెడికల్ బోర్డు పునరుద్ధరణపై అధికారిక ప్రకటన చేయాలని, లేకపోతే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా కార్మికులంతా రామగుండం చేరుకుని దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు గోశిక అశోక్, వెంకట్, ఆర్‌జీ-1 చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్, బ్రాంచ్ సెక్రటరీ క్రాంతికుమార్, జాయింట్ సెక్రటరీ సతీష్, ఆర్‌జీ-3 బ్రాంచ్ సెక్రటరీ గోస్క శ్రీకాంత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కే వలి, పిట్ సెక్రటరీలు చందర్, రామ్‌చరణ్, మహేందర్, రాజశేఖర్, విష్ణు, రాజేష్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలి



**జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, యువత భారీగా తరలిరావాలి**
**: ఏఐకేఎంఎస్, పీవైఎల్ నేతలు**

అగ్ని ధార న్యూస్, (అంతర్గాం):

విప్లవ సాంస్కృతిక ఉద్యమ నేత, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి కామ్రేడ్ అరుణోదయ నాగన్న (పర్కాల నాగన్న) సంతాప సభను ఈ నెల 19న ఎన్టీపీసీ ఐఎఫ్‌టీయూ కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించనున్నట్లు ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య, ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర నాయకులు ఆరుముల్ల తిరుపతి తెలిపారు. ఆదివారం అంతర్గాం మండలం పెద్దంపేట్ గ్రామంలోని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో పీవైఎల్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం సంతాప సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా రాజారాం గ్రామానికి చెందిన నిరుపేద కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన నాగన్న, పాలేరు ప్రాంతం నుంచి పార్టీ రాష్ట్ర నాయకుడిగా, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శిగా ఎదిగి ప్రజా ఉద్యమాలకు విశేష సేవలందించారని కొనియాడారు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు అనేక నిర్బంధాలు, చిత్రహింసలను ఎదుర్కొన్నప్పటికీ తన సిద్ధాంతాలకు కట్టుబడి నూతన ప్రజాస్వామిక విప్లవం, సమసమాజ స్థాపన కోసం ఆట, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని గుర్తు చేశారు. నాగన్న ఆశయ సాధనకు యువత ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 19న ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయం ఎదుట నిర్వహించే సంతాప సభకు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, కార్మికులు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు ఈదునూరి బాబు, దూలం సతీష్, నల్లతీగల రమేష్, బండి సతీష్, బండి శ్రావణ్, కోడిపుంజుల శ్రావణ్, పి. క్రాంతికుమార్, ఎ. రాకేష్, రాము, పెద్దంపేట్ మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ కౌంటర్ తనకి చేసిన ఆర్ డి ఓ

అగ్నిధార న్యూస్ కమన్పూర్



జూలపల్లి గ్రామపంచాయతీలో జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటర్ లిస్ట్ సర్ కౌంటర్లను మంథని ఆర్ డి ఓ ఆకస్మిక తనకి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల ఎమ్మార్వో వాసంతి ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్ జిపిఓలు రవీందర్ బిఎల్వోలు స్వప్న లావణ్య వివోఏ ప్రేమలత స్వప్న అంగన్వాడి టీచర్ స్వప్న గ్రామ ప్రజలు మహిళలు పాల్గొనడం జరిగింది.

